బస్‌షెల్టర్లు లేవు.. బస్సులు ఆగవు

- కొదురుపాక, వెంకట్రావుపల్లి వాసుల తిప్పలు
- ఎండ, వానలో బస్సుల కోసం ప్రయాణికుల పాట్లు
- ఆర్‌అండ్‌ఆర్ కాలనీల్లో రోడ్లపక్కనే నిరీక్షణ


వెంకట్రావుపల్లె చౌరస్తాలో రోడ్డుపై నిల్చొని బస్సుల కోసం నిరీక్షిస్తున్న ప్రయాణికులు

బోయినపల్లి: మండలంలోని కొదురుపాక, నీలోజిపల్లి, వెంకట్రావుపల్లి గ్రామాల్లో బస్సులు సరిగ్గా ఆపడం లేదనే ప్రయాణికులు వాపోతున్నారు. బస్‌షెల్టర్లు లేకపోవడంతోపాటు బస్సులు ఆపకపోవడంతో అవస్థలు పడుతున్నామని ప్రయాణికులు పేర్కొంటున్నారు. కొదురుపాక బొడ్రాయి వద్ద బస్సులు ఆపాలని ఈనెల 9న గ్రామస్తులు రాస్తారోకో చేపట్టారు. కొదురుపాకలో బస్సులు ఆపమని కొందరు చెబుతున్నారని కొదురుపాకకు చెందిన కత్తెరపాక రవీందర్ వాపోయాడు. ఇదే విషయమై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపాడు. వెంకట్రావుపల్లి చౌరస్తా వద్ద సైతం పలు సందర్భాల్లో బస్సులు ఆగకపోవడంతో గంటల తరబడి వేచి చూస్తున్నామని ప్రయాణికులు చెబుతున్నారు.

ఎండ.. వానలో నిరీక్షణ

కొదురుపాక, వెంకట్రావుపల్లిల్లో బస్సులు ఆగే స్థలంలో బస్‌షెల్టర్లు లేకపోవడంతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. గతంలో కొదురుపాకలో ఫోర్‌లేన్ జంక్షన్ ఏర్పాటులో భాగంగా రోడ్డును విస్తరించారు. బస్టాండ్ ప్రాంతంలో చెట్లు తీసేయడంతో కొదురుపాక పాత బస్టాండ్ ప్రాంతం (ప్రస్తుత రింగ్‌రోడ్ చౌరస్తా)లో ఎలాంటి నీడ లేకుండా ఉంది. ఇక్కడ ఎండలో వానలో బస్సులకోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొందని పలువురు ప్రయాణికులు వాపోతున్నారు. ఇల్లంతకుంట, బెజ్జంకి తదితర మండలాలకు వెళ్లేవారు వెంకట్రావుపల్లి చౌరస్తాలో బస్‌షెల్టర్లు లేకపోవడంతో ఆయా మండలాలకు వెళ్లే ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.. రోడ్ల పక్కకు దుకాణాలు, కూరగాయలు, పండ్ల బండ్లు విక్రయించే వారు తమ వ్యాపారులకు అడ్డుగా ఉంటున్నారని అంటున్నారని పలువురు ప్రయాణికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

వందలాది మంది రాకపోకలు

కొదురుపాక, నీలోజిపల్లి, వరదవెల్లి, అనుపురం, రుద్రవరం తదితర ఆర్‌అండ్‌ఆర్ కాలనీలకు చెందిన పలువురు నిత్యం ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాల నిమిత్తం, పనులు చేసే మేషన్లు, సుతార్లు, ఇతర రోజువారీ కూలీలు, ప్లంబర్లు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు నిత్యం కరీంనగర్, వేములవాడ పట్టణాలకు వందలాది సంఖ్యలో రాకపోకలు కొనసాగిస్తారు. వీరంతా బస్సుల్లోనే ప్రయాణిస్తారు. వీరికి కూర్చునేందుకు వీలుగా ఎలాంటి హోటళ్లు, ఇతర వ్యాపార సముదాయాలు అందుబాటులో లేవు. దీంతో రోడ్ల పక్కకే నిరీక్షిస్తున్నారు.

బస్సులు నిలపాలి



నేను కరీంనగర్‌లో ఆస్పత్రిలో పనిచేస్తాను. నిత్యం కొదురుపాక నుంచి కరీంనగర్ బస్సులో వెళ్తాను. బస్సులు ఆపకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం. ఒక్కోసారి రాత్రి సమయంలో బస్సులు కొదురుపాక వద్ద ఆపక ఫోర్‌లేన్ బ్రిడ్జి వద్ద నిలుపుతున్నారు. దీంతో చీకట్లో నడిచి రావడం ఇబ్బందిగా ఉంది. కొదురుపాక బొడ్రాయి వద్ద బస్సులు ఆపాలి.

– కత్తెరపాక శారద, కొదురుపాక

ఎండ, వానలో అవస్థలు



కొదురుపాక రౌండ్ బోర్డు పరిసరాల్లో బస్‌షెల్టర్ లేకపోవడంతో ప్రయాణికులు ఇక్కట్లు పడుతున్నారు. ఎంతోమంది మహిళలు చంటి పిల్లలతో, వృద్ధులు ఎండలో బస్సులకోసం నిరీక్షిస్తున్నారు. నిత్యం కూరగాయలు, ఇతరత్రా పనుల నిమిత్తం ప్రయాణికులు కరీంనగర్, సిరిసిల్ల వెళ్తారు. ఎండాకాలం బస్సుల కోసం నిరీక్షించడం ఇబ్బంది అవుతోంది.

– సింగిరెడ్డి బాలమల్లు, నీలోజిపల్లి

బస్‌షెల్టర్ లేదు



వెంకట్రావుపల్లి చౌరస్తాలో బస్‌షెల్టర్ లేదు. దీనికి తోడు బస్సులు సరిగా ఆపరు. చౌరస్తా నుంచి నిత్యం ఇల్లంతకుంట, బెజ్జంకి తదితర మండలాలకు వెళ్లే ప్రయాణికులు ఉంటారు. బస్‌షెల్టర్ లేక ఎండలో బస్సుల కోసం నిరీక్షిస్తున్నారు. రాత్రిపూట బస్సులు నిలపకపోవడంతో చాలాసార్లు ప్రయాణికులు ప్రత్యామ్నాయం చూసుకొని వెళ్తున్నారు.

– అనుముల అంజిరెడ్డి, వెంకట్రావుపల్లి

రద్దు చేసిన పోడు భూములకు పట్టాలివ్వాలి


మాట్లాడుతున్న మంద సుదర్శన్

సిరిసిల్లటౌన్: బీఆర్‌ఎస్ ప్రభుత్వం రద్దు చేసిన పోడు భూమల పట్టాలను ప్రభుత్వం పునరుద్ధరించి రైతులకు అందజేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్ కోరారు. శుక్రవారం సిరిసిల్లలోని కార్మిక భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతంలో రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం వేములవాడ బూడిదికుంట, నాంపల్లి పల్లగుట్ట, మర్రిపెల్లి, ఇల్లంతకుంట లాంటి ప్రాంతాల్లో ఇచ్చిన పట్టాలను గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే దీనిపై విచారణ జరిపి రైతులకు పట్టాలు వారికి ఇవ్వాలని కోరారు. సమావేశంలో సీపీఐ పట్టణ కార్యదర్శి పంతం రవి, జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి రాములు పాల్గొన్నారు.

విద్యార్థులు జాతీయభావం పెంపొందించుకోవాలి


సర్టిఫికెట్లు అందిజేసిన ఎంఈవో, ఉపాధ్యాయులు

కోనరావుపేట: విద్యార్థులు జాతీయ, దేశభక్తి భావాన్ని పెంపొందించుకోవాలని మండల విద్యాధికారి మురళినాయక్ అన్నారు. మండలకేంద్రంలోని ఆదర్శపాఠశాలలో ఎన్‌సీసీలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ప్రిన్సిపాల్ శివకుమార్‌రెడ్డి, ఎన్‌సీసీ అధికారి బండ నర్సయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

ఇల్లంతకుంట: మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో సిరికొండ గ్రామపంచాయతీ బీఆర్‌ఎస్ మాజీ సర్పంచ్ నీలం అంజయ్య, తెనుగువానిపల్లె బీఆర్‌ఎస్ మాజీ సర్పంచ్ వంచ అనసూయ, ఉపసర్పంచ్ గొడుగు బాలయ్య తోపాటు 42 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కే భాస్కర్ రెడ్డి, ఐరెడ్డి మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు గుడిసె ఐలయ్య,వెంకట రమణారెడ్డి, తదితరులున్నారు.

నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి


ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

బోయినపల్లి: మండలంలోని వెంకట్రావుపల్లి గౌడ సామాజిక వర్గానికి గాను గౌడ సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను శుక్రవారం సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారుర. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సత్యం ఆరు నెలల్లోగా భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. కాంగ్రెస్ బీసీ సెల్‌జిల్లా అధ్యక్షుడు కూస రవీందర్, మండల అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, వెంకట్రావుపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు ఇరువాల మహేందర్, కొండ చంద్రయ్య, కనకయ్య, పరుశురాం, శ్రీనివాస్, దూస రాజశేఖర్, విగ్నేశ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

శాకంబరీగా అమ్మవారు



ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లగొల్లపల్లిలోని శ్రీగీతామందిరంలో శుక్రవారం సంతోషిమాత అమ్మవారం శాకంబరీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. బ్రహ్మశ్రీ రాచర్ల రఘురామ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి 108 రకాల కూరగాయలతో అలంకరించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి, పశుసంపదను కాపాడాలని వేడుకున్నారు. కార్యక్రమంలో అర్చకులు పాలెపు రవీందర్‌శర్మ, నిఖిల్ శర్మ, మహిళలు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



వీర్నపల్లి: మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ శివకుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, ఏఎంసీ చైర్మన్ రాములు నాయక్, వైస్ చైర్మన్ లక్ష్మణ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, యూత్ మండల అధ్యక్షుడు బి. తిరుపతి, ఏఎంసీ డైరెక్టర్ చంద్రమౌళి, మదన్ లాల్, శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

బోయినపల్లి: పెండింగ్‌లో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయుల బిల్లులు వెంటనే చెల్లించాలని టీఆర్టీఎఫ్ జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బుర్ర కృష్ణప్రసాద్‌గౌడ్, బోయన్నగారి నారాయణ డిమాండ్ చేశారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు నిర్వహించారు. చాలా మంది ఉపాధ్యాయులు తమ పిల్లల పెళ్లిళ్ల కొరకు, సొంత ఇంటి నిర్మాణం కోసం జీపీఎఫ్ పార్ట్ ఫైనల్ బిల్లులు క్లయిం చేసుకున్నారని, రెండేళ్లుగా ప్రభుత్వం పెండింగ్ బిల్లులు విడుదల చేయకపోవడం బాధాకరమన్నారు. మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్‌రెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

రేపు భూమిపూజ

వేములవాడ: వేములవాడ రాజన్న ఆలయ విస్తరణ పనుల్లో భాగంగా శృంగేరి పీఠాధిపతుల సూచనల మేరకు భీమేశ్వర ఆలయంలో భక్తుల దర్శనాల కోసం చేపట్టే పనులకు ఈనెల 20న భూమిపూజ చేయనున్నట్లు ఆలయాధికారులు తెలిపారు. భక్తుల ఏర్పాట్లు, సౌకర్యాలు పూర్తయిన తర్వాత భీమన్న ఆలయంలో భక్తుల దర్శనాలకు అనుమతినివ్వనున్నారు.

విజయవంతం చేయాలి



రుద్రంగి: ఈనెల 27న నిర్వహించే వికలాంగుల మహాగర్జన సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు ఖానాపురం లక్ష్మణ్ మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ శోభారాణి కోరారు. శుక్రవారం వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులు, ఆసరా పెన్షన్‌దారుల కార్యవర్గ సభ్యులు మండలకేంద్రంలో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పింఛన్లు పెంచకపోతే మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో పెద్దఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆవునూరు ప్రభాకర్ మాదిగ, మండల అధ్యక్షుడు దయ్యాల నారాయణ, వికలాంగుల రాష్ట్ర నాయకుడు పురుషోత్తం రవన్న, చందుర్తి మండల వికలాంగుల మండల కన్వీనర్ గుడిసె రాజయ్య, నాయకులు పాల్గొన్నారు.

మాక్ పోలింగ్‌పై అవగాహన

వీర్నపల్లి: మండలకేంద్రంలోని మోడల్ స్కూల్‌లో సాంఘిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నమూనా ఎన్నికలు (మాక్ ఎలక్షన్స్) ను శుక్రవారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్ మాట్లాడుతూ...విద్యార్థులకు ఓటింగ్ విధానం, ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు ఎస్. అనూష, చంటిబాబు, ప్రతాప్ కుమార్, సురేందర్, రామస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ



ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రానికి చెందిన ఎనిమిది మందికి మంజూరైన రూ.3.01లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రామ్‌రెడ్డి మాట్లాడుతూ ఆపద సమయంలో సీఎం సహాయనిధి నిరుపేదలకు వరంలాంటిదన్నారు. ఇక్కడ పట్టణాధ్యక్షుడు చెన్ని బాబు, నాయకులు పందిర్ల శ్రీనివాస్‌గౌడ్, బీపేట రాజ్‌కుమార్, రఫీక్, రవీందర్‌రెడ్డి, బుచ్చాగౌడ్, వెంకటేశ్, నారాయణ తదితరులున్నారు.

బోయినపల్లి: మండలంలోని కోరెంకు చెందిన నర్సింగోజు నర్సవ్వకు రూ. 2.30లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందించారు. బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు కూస రవీందర్, మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, మాజీ ఎంపీపీ పర్లపెల్లి వేణుగోపాల్, కొలుపుల ప్రవీణ్ తదితరులున్నారు.

మద్యంతాగి వాహనాలు నడపొద్దు

తంగళ్లపల్లి: మద్యంతాగి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని ఎస్సై ఉపేంద్రచారి అన్నారు. మండలకేంద్రంలో ఇందిరమ్మ ట్రాక్టర్ డ్రైవర్లకు డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ.. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఎస్సైతోపాటు సిబ్బంది ఉన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

గంభీరావుపేట: గంభీరావుపేట మండలకేంద్రంతోపాటు సముద్రలింగాపూర్, నర్మాల గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు బీజేపీ నాయకులు శుక్రవారం భూమిపూజ చేశారు. కార్యక్రమాల్లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, మండలశాఖ అధ్యక్షుడు కోడె రమేశ్, మాజీ అధ్యక్షుడు గంట అశోక్, రాష్ట్ర నాయకులు కొక్కు దేవేందర్‌యాదవ్, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ముస్తాబాద్: మండలకేంద్రంలోని డబుల్‌బెడ్‌రూమ్ కాలనీలో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రం వృథాగా ఉంటోంది. పదుల సంఖ్యలో చిన్నారులు అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లలేకపోతున్నారు. నూతనంగా నిర్మించిన కేంద్రం భవనం ప్రారంభానికి నోచుకోవడం లేదు. దీంతో చిన్నారులు దూర ప్రాంతానికి వెళ్లలేకపోతున్నారు. నూతన భవనాన్ని ప్రారంభించి సేవలు అందించాలని చిన్నారుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
అరవింద, సూపర్‌వైజర్, సెల్‌నెంబర్: 9963319961.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

విద్యాసంస్థల్లో బోనాల వేడుక


సిరిసిల్ల టౌన్ : పద్మనగర్ పాఠశాలలో పోతరాజుల వేషధారణలో విద్యార్థులు


తంగళ్లపల్లి : పోతరాజు వేషధారణ, బోనాలతో విద్యార్థులు

సిరిసిల్లటౌన్: సిరిసిల్ల పద్మనగర్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు పోతరాజులు, అమ్మవారి వేషధారణలతో నృత్య ప్రదర్శనలు అలరించాయి. పాఠశాల చైర్మన్ లక్ష్మి, హెచ్‌ఎం బిల్లా శ్రీకాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేములవాడఅర్బన్: పట్టణంలోని హైస్కూల్‌లో బోనాల పండగ నిర్వహించారు. ప్రిన్సిపాల్ జమున ఉపాధ్యాయులు మమత, స్రవంతి, హేమకళ, చంద్రకళ తదితరులు ఉన్నారు.

గంభీరావుపేట: మండలకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ విభాగం ఆధ్వర్యంలో బోనాల వేడుకల చేపట్టారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, డబ్ల్యూయూఈసీ కో ఆర్డినేటర్ వాణి, వైస్ ప్రిన్సిపాల్ ప్రబాకర్, అధ్యాపకులు ఆంజనేయులు, ధర్మపురి, శ్రావణ్‌కుమార్, ఆది విష్ణు, భిక్షమయ్య, శ్రీనివాస్, సుచరణ్, మహేశ్, కృష్ణప్రసాద్, జగన్నాథం, శైలజ, దీపిక, శంకరయ్య, నదీమ్, మాలి, లక్ష్మి, జ్యోతి, రవి తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండలంలోని మండెపల్లి సరస్వతి విద్యానికేతన్ హైస్కూల్‌లో బోనాల పండుగ నిర్వహించారు. విద్యార్థులు పోతురాజు వేషాలు, నెత్తిన బోనాలతో అలరించారు. పాఠశాల కరస్పాండెంట్ కొక్కుల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ పూర్ణిమ ఆధ్వర్యంలో బోనాల పండుగ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కోనరావుపేట: మత్స్య కార్మికులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మత్స్య శాఖ అసిస్టెంట్ సతీశ్ అన్నారు. మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మత్స్య శాఖద్వారా కిసాన్ క్రెడిట్ ద్వారా రూ.30వేల వరకు రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ప్రదాన మంత్రి మత్స్యసమృద్ధి యోజన పథకంలో భా గంగా మత్స్య సహకార సంఘాలకు ఆర్థిక సహకారం అందించామన్నారు. నేషనల్ అగ్రోఫౌండేషన్‌బాధ్యులు దిలీప్, మత్స్యకార్మికులు పాల్గొన్నారు.

విగ్రహ ఏర్పాటు పనులు నిలిపివేత

గంభీరావుపేట: మండలకేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మినీట్యాంక్ బాండ్ ఏరియాలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ ఏర్పాటుకు ఇటీవల భూమిపూజ చేసి పనులు చేపట్టారు. ఫిర్యాదుల నేపథ్యంలో పంచాయతీ, ఇరిగేషన్ అధికారులు శుక్రవారం పనులను నిలిపివేశారు. చేపట్టిన పనులను యంత్రాల సాయంతో తొలగించా రు. దీంతో సంఘం నాయకులు అధికారుల చర్యలను నిరసిస్తూ ఆందోళనకు దిగారు. విగ్రహ ఏర్పా టు పనులను అడ్డుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

పొంచి ఉన్న ప్రమాదం



వేములవాడరూరల్: వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని శాత్రాజుపల్లి ప్రధాన రోడ్డు పక్కన వ్యవసాయ పంటలో కొన్ని నెలలుగా స్తంభాలు వంగిపోయి ప్రమాదకరంగా ఉన్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. రైతులు పనిచేసే ప్రాంతంలో ప్రమాదకరంగా ఉండటంతో అధికారులు స్పందించి ప్రమాదం జరగకముందే సరిచేయాలని కోరుతున్నారు.

జీపీ భవనంలో ఫ్యాన్ చోరీ

కోనరావుపేట: మండలంలోని మంగళ్లపల్లి గ్రామపంచాయతీ భవనంలో ఫ్యాన్‌ను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో కొన్ని నెలలుగా ఉన్న సీలింగ్ ఫ్యాన్‌ను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు.

21న టెక్స్‌టైల్ పార్క్ ఒక్కరోజు బంద్


కరపత్రాలు విడుదల చేస్తున్న కార్మిక నాయకులు

తంగళ్లపల్లి: టెక్స్ టైల్ పార్కులో పనిచేసే పవర్ లూమ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 21న ఒక్కరోజు టెక్స్‌టైల్ పార్క్ బంద్‌కు పిలుపునిస్తున్నామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ అన్నారు. శుక్రవారం బద్దెనపల్లి-సారంపల్లి టెక్స్‌టైల్ పార్కు కార్మికులతో కలిసి ఒక్కరోజు బంద్ కరపత్రాలను ఆవిష్కరించారు. కార్మికులకు నష్టం జరిగే విధానాలను మానుకోవాలని అన్నారు. 2023 సంవత్సరానికి సంబంధించి బతుకమ్మ చీరల 10శాతం యారన్ సబ్సిడీని కార్మికులకు అందించాలని కోరారు. త్రిఫ్ట్ పథకం ఇతర సమస్యలపై చర్చించి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక యూనియన్ అధ్యక్షుడు కూచన శంకర్, నాయకులు సదానందం, వేణు, శ్రీకాంత్, ఆంజనేయులు, అంబదాస్, వెంకటేశ్, మహేశ్, అశోక్, రమేశ్, శ్రీనివాస్, కనుకయ్య, వరప్రసాద్, గంగారాం, లక్ష్మణ్, రవి, శంకర్, ప్రభాకర్, నరహరి, సత్యనారాయణ, సంపత్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అక్రమ కనెక్షన్ల తొలగింపు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాజన్నపేటలో అక్రమంగా విద్యుత్‌ను వినియోగిస్తున్న కనెక్షన్లను సెస్ అధికారులు శుక్రవారం తొలగించారు. కొంత కాలంగా ఎలాంటి మంజూరు లేకుండా మూడు బోరుబావులకు అక్రమంగా విద్యుత్ మోటార్లను బిగించి వాడుకుంటున్నట్లు తనిఖీల్లో గుర్తించినట్లు సెస్ ఏఈఈ పృథ్వీధర్‌గౌడ్ తెలిపారు. అనుమతులు లేకుండా విద్యుత్‌ను వాడుకుంటున్న మూడు స్టార్టర్లను తొలగించినట్లు తెలిపారు. ఫీడర్ విభజనకు రైతులు ఎలాంటి దరఖాస్తులు చేసుకోలేదని ఏఈఈ పేర్కొన్నారు.

క్లుప్తంగా

నేడు ప్లేస్‌మెంట్ డ్రైవ్

సిరిసిల్లటౌన్: పట్టణంలోని నేతాజీ డిగ్రీ కళాశాలలో శనివారం ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల చైర్మన్ పృథ్వీధర్ రావు, ప్రిన్సిపాల్ శ్రీకాంత్ తెలిపారు. గ్యాట్నిక్స్, ఐడీఎక్స్, లలతాక్ష ఎంఎన్‌సీ కంపెనీల్లో డిజిటల్ మార్కెటింగ్, సాఫ్ట్‌వేర్ టెస్టింగ్, హ్యూమన్ రిసోర్స్ (హెచ్‌ఆర్), ఫుల్ స్టాక్ డెవలపర్, యూఎస్‌ఐటీ రిక్రుమెంట్, రెస్యూమ్ అనలైజర్ విభాగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. 2022 నుంచి 2025 విద్యా సంవత్సరాల్లో డిగ్రీ, బీటెక్, ఎంబీఏ, ఎంసీఏ, ఎంఎస్సీ చదివిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక


పార్టీలో చేరినవారితో కేంద్రమంత్రి సంజయ్

ఇల్లంతకుంట: మండలంలోని దాచారం గ్రామానికి చెందిన పొన్నం రమేశ్, మారవేని చంద్రశేఖర్, గజ్జెల రాజమల్లు, నరిగె మల్లేశం, కట్కూరి అరుణ్‌తోపాటు మరో నలుగురు శుక్రవారం కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. కరీంనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు భూమళ్ల అనిల్‌కుమార్, బిజెపి మండల ఇన్‌చార్జి నాయకులు అడిచర్ల రాజు, మారవేని శ్రీశైలం, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

బీసీ విద్యార్థులపై కాంగ్రెస్ సర్కారు చిన్నచూపు

సిరిసిల్లటౌన్: రాష్ట్రంలో బీసీ విద్యార్థులపై కాంగ్రెస్ సర్కారు చిన్నచూపు వీడాలని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నంద్యాడపు వెంకటేశ్ అన్నారు. శుక్రవారం సిరిసిల్లలోని మహాత్మా జ్యోతిబాపులే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించి మాట్లాడారు. 3,4 రోజుల్లో గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, సుమారు 50 మంది విద్యార్థులు కల్తీ భోజనం తిని అస్వస్థతకి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తప్పిదాలు వల్లే ఏడాదిలో 100మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పర్శరాములు, శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, శ్రీనివాస్, ప్రకాశ్, గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

వేములవాడ: సిరిసిల్ల పాత బస్టాండ్ వద్ద ఈనెల 20న ×యూత్ ఇన్ పాలిటిక్స్× అంశంపై జరిగే రౌండ్ టేబుల్ సమావేశ పోస్టర్‌ను శుక్రవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బుర్ర రవితేజగౌడ్, నరేశ్‌నాయక్, బొర్రా రవీందర్, జితేందర్‌రెడ్డి, సాయికుమార్, కార్తీక్, విశాల్, నాగరాజు, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

రేపాకకు బస్సు ప్రారంభం

ఇల్లంతకుంట: హుస్నాబాద్ నుంచి మండలంలోని రేపాకకు శుక్రవారం బస్సును ప్రారంభించారు. కాంగ్రెస్ నాయకులు ఇటీవల ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లగా హుస్నాబాద్ డిపో మేనేజర్‌తో మాట్లాడి రేపాక మీదుగా ఇల్లంతకుంట, వేములవాడకు బస్సు ప్రారంభించినట్లు ఖాతా మల్లేశం తెలిపాడు. శుక్రవారం ఉదయం రేపాక గ్రామంలోకి బస్సు రావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తంచేశారు. ఇక్కడ ఆనందరెడ్డి, రామలింగారెడ్డి, సీతమల్లయ్య, బాబు, శేఖర్, తదితరులున్నారు.

సన్మానం

సిరిసిల్ల కల్చరల్ : రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానంలో న్యాయవాదిగా నియమితులైన బి.గణేశ్‌ను జిల్లా న్యాయవాదుల సంఘం ఘనంగా సత్కరించింది. శుక్రవారం గణేశ్ సిరిసిల్ల బార్ అసోసియేషన్ కార్యాలయాన్ని సందర్శించిన సందర్భంగా స్థానిక న్యాయవాదులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. న్యాయవాదుల సంఘం తరపున ఘనంగా సన్మానించారు. సంఘం అధ్యక్షుడు జూపెల్లి శ్రీనివాసరావు, సీనియర్ న్యాయవాదులు కోడి లక్ష్మణ్, శనగరం వసంతం, ధర్మేందర్, కుంట శ్రీనివాస్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

గోరింటాకు వేడుక

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో గోరింటాకు సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శంకర్, వైస్ ప్రిన్సిపాల్ లావణ్య, అధ్యాపకులు శోభరాణి, శకుంతల, తదితరులు ఉన్నారు.

పారిశుధ్య కార్మికులకు రక్షణ సామగ్రి

సాక్షి స్పందన

గంభీరావుపేట: గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని పారిశుధ్య కార్మికులకు శుక్రవారం అధికారుల రక్షణ సామగ్రి పంపిణీ చేశారు. శుక్రవారం 'సాక్షి'లో 'పారిశుధ్య కార్మికులకు భద్రత ఏది? అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఎంపీడీవో రాజేందర్, ఎంపీవో సుధాకర్, కార్యదర్శి వినీల్‌రెడ్డి శుక్రవారం పారిశుధ్య కార్మికులకు రక్షణ సామగ్రి పంపిణీ చేశారు.